బీఆర్ఎస్ ప్రజల పార్టీ

- యూత్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్

సోమారంలో ప్రచారం నిర్వహిస్తున్న యువ నాయకుడు ఇంద్రనీల్‌బాబు

సైదాపూర్, నవంబర్18: బీఆర్ఎస్ ప్రజల పార్టీ అని బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్ అన్నారు. మండలంలోని సోమారం, వెన్నంపల్లి తదితర గ్రామాల్లో ఇంద్రనీల్‌బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలవారికి న్యాయం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల పాలనలో గ్రామాలు ఎలా ఉన్నాయి? ఇప్పుడు ఎంత అభివృద్ధి చెందాయో? ప్రజ లందరికీ తెలుసన్నారు. కరెంటు కోతలు లేని తెలంగా ణను మనం చూస్తున్నామన్నారు. ప్రస్తుతం రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించారన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ తొంట ఓదెలు, పార్టీ ప్రధాన కార్యదర్శి చెల్లల్ల రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు కూతురు విద్యాసాగర్‌రెడ్డి, అనగోని వీరన్న, పైడిపల్లి రవీందర్, పైడిపల్లి అరవింద్‌తో పాటు యువకులు తదితరులు ఉన్నారు.

వొడితల ఇంద్రనీల్‌బాబు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిక

దుద్దనపల్లిలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వొడితల ఇంద్రనీల్‌బాబు

సైదాపూర్, నవంబర్18: మండలంలోని దుద్దనపల్లి గ్రామానికి చెందిన యువకులు రాజు, శ్రీనివాస్‌తో పాటు సుమారు 20మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారికి యూత్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్‌బాబు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీతోనే యువతకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెల్లల్ల రాజేశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ పోతిరెడ్డి హరీశ్‌రావు, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, పరుకాల నారాయణ, చాడ ఆదిరెడ్డి, పర్శవేని విజయ్, సోమారపు ప్రశాంత్, తాళ్లపల్లి నరేశ్, వెంకటేశ్, సురేశ్, రమేశ్, మధు , శ్రీనివాస్, కిశోర్, రమేశ్, సమ్మయ్య, దేవేందర్ తదితరులు ఉన్నారు.

మా తాత కెప్టెన్ జీవితం ఆదర్శం

- మరోసారి మా నాన్నను ఆశీర్వదించాలి
- కేసీఆర్ సెంట్‌మెంట్‌కు.. గెలుపును బహుమానంగా ఇవ్వాలి
- అక్కన్నపేట, జనగామ గ్రామాల ప్రచారంలో ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ పూజిత

మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ పూజిత

అక్కన్నపేట, నవంబర్ 18 : మా తాత కెప్టెన్ లక్ష్మీకాంతరావు జీవితం అందరికీ ఆదర్శమని, ఉద్యమ పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటేయాలని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్ కుమార్తె డాక్టర్ పూజిత కోరారు. శనివారం మండలంలోని అక్కన్నపేట, జనగామ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమ మా నాన్న వొడితెల సతీశ్‌కుమార్ రెండు కండ్లుగా భావిస్తున్న నిస్వార్థపరుడునన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గమే తన బలం, కార్యకర్తలు బలగమని కొనియాడారు. ప్రతి పండుగను ప్రజల మధ్యలో జరుపుకొంటాడని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సార్‌కు సెంట్‌మెంట్ హుస్నాబాద్ నియోజకవర్గం లక్ష్మీ నియోజకవర్గం అభివర్ణించారు. కేసీఆర్ సార్ సెంట్‌మెంట్‌కు అనుగుణంగా బీఆర్ఎస్ గెలుపును బహుమనంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీలు మాలోత్ లక్ష్మీబీలునాయక్, లకావత్ మానస, జడ్పీటీసీ భూక్యా మంగ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, పార్టీ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరశురాములు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రామ్‌రెడ్డి, నాయకులు శంకర్, వెల్ధి శోభారాణి, ఏలేటి నిర్మల, చిట్యాల సంపత్, రమేశ్, శ్యాం, సోషల్ మీడియా కన్వీనర్ మిట్టపల్లి రాజు, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి'

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 18: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తనయుడు, బీఆర్ఎస్ నేత వొడితెల ఇంద్రనీల్ అన్నారు. శనివారం మండలంలోని కూచనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకే ఓటు వేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించాలన్నారు.

గ్రామాల్లో జోరుగా ప్రచారం

లస్మన్నపల్లిలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్ కాయిత రాములు

సైదాపూర్, నవంబర్18: మండలంలోని సైదాపూర్, లస్మన్నపల్లి, ఎక్లాస్‌పూర్, దుద్దనపల్లితో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటువేయాలని ప్రజలను కోరారు. లస్మన్నపల్లి, ఎక్లాస్‌పూర్‌లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యకమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, సర్పంచులు కాయిత రాములు, కొత్త రాజిరెడ్డి, తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, నాయకులు కూతురు విద్యాసాగర్‌రెడ్డి, అనగోని వీరన్నగౌడ్, పైడిపల్లి రవీందర్, బోనగిరి అనిల్, నిఖిల్, పోలోజు రాజు, రఫీ, భూపెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న సింగిల్‌విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గణేశ్

సైదాపూర్, నవంబర్18: హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, డాక్టర్ షమిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గణేశ్ శనివారం హుజూరాబాద్ మండలం సింగాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో వారిని కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

చిగురుమామిడిలో ఇంటింటా ప్రచారం

చిగురుమామిడిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కొత్త వినీత

చిగురుమామిడి, నవంబర్ 18: మండల కేంద్రంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్ గెలుపు కోసం శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి, కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, బీఆర్ఎస్ మహిళా మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ, యూత్ అధ్యక్షుడు తాటికొండ సందీప్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

సతీశ్‌కుమార్‌ను గెలిపించండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 18 : మంచి మనసున్న నాయకుడు వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ పట్టణాన్ని అన్నింటా అభివృద్ధి చేసిన నాయకుడు సతీశ్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, బోజు రమాదేవి ఉన్నారు.